WWW.JANODAYA.COM
# జనోదయ
కరీంనగర్ శనివారం 07.03.2026 సంపుటి:03 సంచిక:90 పేజీలు:08 వెల : 05
Karimnagar saturday 07.06.2026 Volume :03 Issue:90 Pages : 08 Cost : 05
తెలుగు దినపత్రిక

## విధులు కల్పించాలని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ధర్నా





## కేంద్రం కీలక నిర్ణయం.. న్యూస్ ఛానళ్ల కు TRP రేటింగ్‌ల నిలిపివేత




## ఒకేసారి మూడు నెలల రేషన్




## ఆ పథకాలతో మహిళల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు




## హనుమకొండ, సుబేదారి లో చైన్ స్నాచింగ్




## అడ్వాన్స్ బుకింగ్ మోసగాడు అరెస్ట్




## ఇంద్ర నగర్ గ్రామంలో "ప్రభుత్వ భూమి కబ్జా"!




# సినిమా షూటింగ్‌లపై CM రేవంత్ కీలక వ్యాఖ్యలు

**జనోదయ హైదరాబాద్,మార్చ్ 07:**

సినిమా షూటింగ్‌ల కోసం విదేశాలకు పోతున్నారని సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గ్రేటర్ సిటీ పరిధిలో రోడ్లు రహదారుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజా ప్రభుత్వం రూ.24,500 కోట్లతో వివిధ ప్రాజెక్టులు చేపడుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బంజారాహిల్స్ - శిల్పా లే అవుట్ ఎలివేటెడ్ కారిడార్, బుద్వేల్ ట్రంపెట్ ఇంటర్‌చేంజ్‌లకు శంకుస్థాపన చేశారు. కోత్వాల్ గూడ ఎకోహిల్ పార్క్‌ను శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శంషాబాద్ బుల్లెట్ ట్రైన్ హబ్‌గా మారబోతుందని, బెంగళూరు, అమరావతి, చెన్నైనగరాలకు ఇక్కడి నుంచే బుల్లెట్ ట్రైన్ సౌకర్యం రాబోతుందన్నారు. కొత్త ప్రాజెక్ట్ లు వచ్చినప్పుడు కొందరికి ఇబ్బంది ఉంటుందని, వాళ్ళను అనాథలను చేయబోమని భరోసా ఇచ్చారు. భూమి, ఇల్లు కోల్పోతున్న వారిని ఆదుకుంటామని, నిర్వాసితులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. హైదరాబాద్‌ను ప్రపంచంలోనే గొప్ప నగరంగా తీర్చి దిద్దుతామని, ట్రంప్, ఎలాన్ మాస్క్ లాంటి వాళ్ల సంస్థలు ఇక్కడికి రాబోతున్నాయని తెలిపారు. ప్రపంచంతో పోటీపడేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. 'సినిమా షూటింగ్‌ల కోసం విదేశాలకు పోతున్నారు. హైదరాబాద్ కంటే సుందరమైన నగరం దేశంలోనే లేదు. మంచి ప్రభుత్వం ఉంటే ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేసుకోవచ్చు. చంద్రబాబు, వైఎస్ సమయంలో నగరానికి కృష్ణా, గోదావరి నీళ్లు నగరానికి తీసుకొచ్చారు. నాటి నిజాం నవాబు ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యతో వరదల నివారణకు మూసీపైన నిర్మాణాలు చేపట్టారు. వికారాబాద్‌లో నిజాం నవాబు మెడిసిన్ ప్లాంట్‌లు నాటారు. ఉస్మానియా హాస్పిటల్, గోల్కొండ, అసెంబ్లీ లాంటి చారిత్రాత్మక కట్టడాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్ ఆక్రమణలు, చెత్తతో నిండిపోయింది. నగరాన్ని మంచిగా చేస్తానంటే వాళ్ళు ఒప్పుకోవడం లేదు. మేము చేయలేదు మీరు చేయొద్దని అంటున్నారు. వాళ్లకు ఫార్మ్ హౌస్‌లు వచ్చాయి. నగరాన్ని మంచిగా చేసుకోవడానికి మన ప్రజా ప్రతినిధులను విదేశాలకు పంపాం. విమానాశ్రయం కట్టే సమయంలో కొంత వ్యతిరేకత వచ్చింది..కానీ ఇప్పుడు పెద్ద ఆస్తిగా మారింది. మూసీ మురికిలో బతకాలని ఎవరు అనుకోరు. మూసీ పక్కన నైట్ ఎకనామిని ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తాం. ఇందిరమ్మ చీరల్లో ఆడ బిడ్డలు పాలపిట్టల్లా మెరిసిపోతున్నారు. గతం లో ఇచ్చిన బతుకమ్మ చీరలను పిట్టలు కొట్టడానికి వాడారు. ఈ సారి ఇందిరమ్మ చీరలను మరో రంగులో ఇస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.






## ఇరాన్‌కు లొంగుబాటు తప్ప మరో మార్గం లేదన్న ట్రంప్

**హైదరాబాద్, (జనోదయ):**

ఇరాన్‌తో ఎటువంటి ఒప్పందం ఉండదని, బేషరతుగా లొంగిపోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఆ తర్వాత ఇరాన్‌కు ఆమోదయోగ్యమైన నాయకుడి ఎన్నిక ఉంటుందన్నారు. వివిధ భాగస్వామ్య పక్షాలతో కలిసి ఇరాన్‌ను సంక్షోభం నుంచి బయటకు తీసుకువచ్చేందుకు తాము కృషి చేస్తామన్నారు. గతంలో లేని విధంగా ఇరాన్‌ను ఆర్థికంగా మెరుగైన, బలమైన స్థితికి తీసుకువస్తామన్నారు. ఇరాన్‌కు మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొంటూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ పోస్టు చేశారు.

**మధ్యవర్తిత్వ ప్రయత్నాలు..!**

మరోవైపు పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధంపై కొన్ని దేశాలు మధ్యవర్తిత్వ ప్రయత్నాలు చేస్తున్నాయని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ పేర్కొన్నారు. అయితే, ఏయే దేశాలు ప్రయత్నాలు చేస్తున్నాయన్న విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. తమ ప్రాంతంలో శాశ్వత శాంతికి కట్టుబడి ఉన్నామని.. అయినప్పటికీ, తమ దేశ గౌరవం, సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటామనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.



## గచ్చిబౌలిలో పేలిన హీలియం గ్యాస్ బెలూన్



**హైదరాబాద్, (జనోదయ):**

నగరంలోని గచ్చిబౌలిలో హీలియం గ్యాస్ బెలూన్ పేలి నలుగురికి గాయాలయ్యాయి. బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ ప్రాంగణంలో అడ్వర్టైజ్‌మెంట్ గ్యాస్ బెలూన్ పేలింది. ఓ కన్వెన్షన్ లో హోలీ ఈవెంట్ లో అడ్వర్టైజ్మెంట్ కోసం బెలూన్ ఏర్పాటు చేశారు. అయితే అది గాలికి ఎగిరి వచ్చి బ్రహ్మకుమారీస్ ప్రాంగణంలో పడింది. దీన్ని బ్రహ్మకుమారీస్ వాలంటరీలు తీయడానికి ప్రయత్నిస్తుండగా ఒక్కసారిగా పేలింది,. ఈ ఘటనలో నలుగురు గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే ఉస్మాన్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## 'ప్రజల్లో చిరస్థాయిగా నిలిచేలా పని చేయాలి': ఎంపీ ఈటల

*** ప్రజాసేవ చేసే అవకాశం గొప్ప అదృష్టమని, నిజాయితీగా పనిచేస్తేనే ప్రజల్లో గుర్తింపు**

***గెలిచిన ప్రజాప్రతినిధులు గర్వం తలకెక్కించుకోకుండా హుందాగా వ్యవహరించి ప్రజాసేవ చేయాలి.**

*** రైతులు దేశానికి వెన్నెముకలని, వారితో విరోధం పెట్టుకున్న ఏ పార్టీ కూడా నిలబడలేదని ఈటల పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలను పట్టించుకోలేదని ఆరోపించారు.**

***రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కలిసి పనిచేస్తామని ధర్మపురి అరవింద్ తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అధిక సంఖ్యలో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తామని పార్టీ నేతలు అన్నారు..**



**న్యూఢిల్లీ /హైదరాబాద్, మార్చి 4::**

నిజామాబాద్: ప్రజాసేవ చేసే అదృష్టం కలగడం గొప్ప అదృష్టమని, నిజాయితీగా ప్రజాసేవ చేస్తేనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో ఇటీవల నూతనంగా గెలిచిన బీజేపీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు శుక్రవారం నగర శివారులోని కమ్మ సంఘంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభకు ఈటల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజల మద్దతుతో గెలిచిన అభ్యర్థులు హుందాగా వ్యవహరించాలని, గెలుపు గర్వం తలకెక్కించుకోకుండా నిజాయితీగా ప్రజాసేవ చేయాలని సూచించారు. లేదంటే రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు. అధికార మదంతో బీఆర్ఎస్ ఒకప్పుడు విర్రవీగిందన్నారు.

**ఆయన మంచి మానవతావాది..**

రైతులు దేశానికి వెన్నెముక వంటి వారని, వారితో పెట్టుకున్న ఏ పార్టీ బతికి బట్టకట్టిన దాఖలాలు

..మిగతా 2లో

# 'ప్రజల్లో చిరస్థాయిగా నిలిచేలా పని చేయాలి': ఎంపీ ఈటల రాజేందర్

రాజకీయ చరిత్రలో లేవని ఈటల అన్నారు. బీఆర్ఎస్ తన హయాంలో ఏ వర్గాలను పట్టించుకోలేదని, మితిమీరిన గర్వంతో అహంకారంతో వ్యవహరించిందన్నారు. బీఆర్ఎస్ పాలన కూడా అలాగే కొనసాగిందన్నారు. అందుకే ప్రజలు బీఆర్ఎస్ పార్టీని నేలకేసి కొడితే ఆ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి తలెత్తిందని ఈటల అన్నారు. తాను ఆర్థిక మంత్రిగా బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న డీఎస్ అన్న మాటలను ఈ సందర్భంగా ఈటల గుర్తు చేశారు. డీఎస్ కు రాజకీయ గురువైన అర్గుల రాజారాం ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌తో పోలుస్తూ తనను ప్రశంసించారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తనను అభినందించిన గొప్ప మనసు డీఎస్ దని, ఆయన మంచి మానవతావాది అన్నారు.

**రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తెస్తాం..**

బీజేపీని అధికారంలోకి తీసుకొస్తామని, హుందాగా రాజకీయాలు చేసే ఈటల రాజేందర్ తో కలిసి తెలంగాణాలో బీజేపీని అధికారంలోకి తెస్తామని మాట్లాడుకున్నట్లు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి అన్నారు. తానేమో వేగంగా దూకుడుగా ఉంటానని, ఈటల సౌమ్యంగా ఉంటారని అర్వింద్ అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని హుందా రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అని, ఇక్కడి హుందా రాజకీయాలు చూసి ఎవరైనా నేర్చుకోవాల్సిందనేనని ఎంపీ అర్వింద్ ధర్మపురి అన్నారు. రాష్ట్రంలో హుందాగా ఉండే రాజకీయ నాయకుల్లో ఎంపీ ఈటల ఒకరన్నారు.

**అత్యధిక సంఖ్యలో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుని..**

కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ప్రజలతో కలిసిపోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. రాబోయే ఎంపీటీసీ,. జడ్పీటీసీ ఎన్నికల్లో అత్యధిక సంఖ్యలో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుని జిల్లా పరిషత్ ను కైవసం చేసుకుంటామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అన్నారు. ఈ సమావేశంలో కొత్తగా ఎన్నికైన బీజేపీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లె గంగారెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, జిల్లా ప్రభారి కాంతారావు, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.



# ఆ పథకాలతో మహిళల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు

**జనోదయ హైదరాబాద్,మార్చ్ 07:**
ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలోని మహిళలకు అపార గౌరవం, అవకాశాలు లభిస్తున్నాయని, నారీ శక్తి అనేది బీజేపీ నినాదం మాత్రమే కాదని, దేశ నిర్మాణానికి సంబంధించిన ఒక జాతీయ మిషన్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్రావు పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర మహిళ మోర్చా విభాగం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా హజై ప్రసంగించారు. మోడీ ప్రారంభించిన భేటీ బచావో, భేటీ పడావో పథకం సమాజంలో పెద్ద మార్పు వచ్చిందన్నారు. నేడు ఆడబిడ్డలను కాపాడడమే కాకుండా వారికి విద్య, సాధికారత కల్పించే దిశగా దేశం ముందుకు సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం మహిళల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తీసుకువచ్చే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. పీఎం ఉజ్వల యోజనతో కోట్లాది కుటుంబాలు ఎల్‌పీజీ సౌకర్యం పొందాయని, గ్యాస్ వాడకంతో గృహ వాయు కాలుష్యం తగ్గి, మహిళల ఆరోగ్యం మెరుగుపడిందన్నారు. ఆవాస్ యోజనతో కోట్లాది మంది పేద కుటుంబాలకు పక్కా ఇల్లు కల్పిస్తూ, మహిళల పేరుతో ఇంటి హక్కు, తక్కువ వడ్డీతో రుణాలు, అధిక సబ్సిడీ కల్పిస్తూ సొంతింట కలను సాకారం చేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్మును భారత రాష్ట్రపతిగా బీజేపీ మద్దతుతో ఎన్నుకోవడం జరిగింది. సమాజంలోని ప్రతి వర్గానికి చెందిన మహిళలను సాధికారత కల్పించాలనే బీజేపీ సంకల్పానికి నిదర్శనమన్నారు. పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్టం దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉండగా, కొత్త పార్లమెంట్ భవనంలో తొలి రోజే దీనిని ఆమోదింపజేసి మోడీ ప్రభుత్వం మహిళా సాధికారతపై తన నిబద్ధతను చాటిచెప్పిందన్నారు. తెలంగాణలో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయని గృహ హింసతో పాటు ఇతర నేరాల కేసులు వేలల్లో నమోదవుతున్నాయి. భద్రత కల్పించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితమైందని మండిపడ్డారు. చదువుకున్న మహిళలు, యువ మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన సమయం వచ్చిందన్నారు.



# కేంద్రం కీలక నిర్ణయం.. న్యూస్ ఛానళ్లకు TRP రేటింగ్‌ల నిలిపివేత

**జనోదయ హైదరాబాద్,మార్చ్ 07::**
దేశంలోని వార్తా ఛానళ్లలో పెరుగుతున్న సంచలనాత్మక ధోరణిని అరికట్టేందుకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఒక అనూహ్య నిర్ణయం తీసుకుంది. దేశంలోని వార్తా ఛానళ్లలో పెరుగుతున్న సంచలనాత్మక ధోరణిని అరికట్టేందుకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఒక అనూహ్య నిర్ణయం తీసుకుంది. న్యూస్ ఛానళ్ల టెలివిజన్ రేటింగ్ పాయింట్స్ని వేదికలను నాలుగు వారాల పాటు లేదా తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు నిలిపివేయాలని బ్రాడ్‌కాస్ట్ ఆడియన్స్ రీసెర్చ్ కౌన్సిల్ను ఆదేశించింది. ప్రస్తుతం కొనసాగుతున్న ఇజ్రాయెల్ ఇరాన్ యుద్ధం నేపథ్యంలో భారతీయ వార్తా ఛానెళ్లు విపరీతమైన కవరేజీని అందిస్తున్నాయి. అయితే, కొన్ని ఛానళ్లు యుద్ధం గురించి ఊహాజనిత మరియు అతిశయోక్తితో కూడిన వార్తలను ప్రసారం చేస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. యుద్ధ ప్రాంతాల్లో కుటుంబ సభ్యులు లేదా స్నేహితులు ఉన్న ప్రజల్లో ఇటువంటి వార్తలు అనవసరమైన ఆందోళనను, భయాన్ని కలిగిస్తాయని మంత్రిత్వ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది.

**నాలుగు వారాల పాటు నిషేధం..**

రేటింగ్‌ల కోసం పోటీ పడుతూ, బాధ్యతను విస్మరించి సంచలనం కోసం వార్తలను ప్రసారం చేయడం సరికాదని కేంద్రం పేర్కొంది. "ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నాం. కొన్ని ఛానెళ్లు యుద్ధానికి సంబంధించి అనవసరమైన హైప్ ఇస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రసారాలు చేస్తున్నాయి. రేటింగ్‌ల వేటలో పడి వార్తల్లో ఉండాల్సిన ప్రామాణికతను పక్కన పెడుతున్నారు," అని మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో స్పష్టం చేసింది. వార్తా ఛానెళ్లకు వచ్చే ప్రకటనల ఆదాయాన్ని నిర్ణయించడంలో టీఆర్‌పీ రేటింగ్‌లు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నిషేధం నాలుగు వారాల పాటు అమల్లో ఉంటుంది. పరిస్థితిని సమీక్షించిన తర్వాత ప్రభుత్వం తదుపరి నిర్ణయం తీసుకోనుంది.




# ఒకేసారి మూడు నెలల రేషన్



**జనోదయ హైదరాబాద్,మార్చ్ 07:** ఎండల తీవ్రత నేపథ్యంలో ఒకేసారి మూడు నెలల రేషన్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. రేషన్కార్డు లబ్దిదారులకు కేంద్ర ప్రభుత్వం గుడ్న్యూస్చెప్పింది. రానున్న వేసవిలో ఎండల తీవ్రత కారణంగా పేద ప్రజలు ప్రతినెలా రేషన్దుకాణాల వద్ద గంటల తరబడి ఎదురుచూస్తూ ఇబ్బందులు పడకుండా కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన రేషన్బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్ర పౌరసరఫరాల శాఖ అన్ని రాష్ట్రాలకు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. మార్చి మొదటి వారం నుంచి ఎండలు పెరగడం, రాబోయే రోజుల్లో మరింత తీవ్రతరం అవుతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో లబ్దిదారుల కోసం ముందుగా బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఈ నిర్ణయంతో తెలంగాణలో సుమారుగా 3.20 కోట్ల మందికి ముందస్తుగా బియ్యం పంపిణీ జరగనుంది. కేంద్రం ఆదేశాల మేరకు 3 నెలల కోటా కింద ఒకేసారి పంపిణీ చేస్తే ఒక వ్యక్తికి 18 కిలోల బియ్యం అందించాలి. ఒక కుటుంబంలో నలుగురు ఉంటే మొత్తంగా 72 కిలోలు పంపిణీ చేయాల్సి ఉంటుంది.

**జూన్ 2026 వరకు ఆహార ధాన్యాలను ముందుగానే సేకరించాలి : కేంద్రం**

జాతీయ ఆహార భద్రతా చట్టం కింద కేటాయించిన ఆహార ధాన్యాలను జూన్ 2026 వరకు ముందుగానే సేకరించి, లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. రాబోయే ఆహార ధాన్యాల సేకరణ సీజన్‌లో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఎదుర్కొనే లాజిస్టికల్, నిల్వ సవాళ్లను దృష్టిలో ఉంచుకుని వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజాపంపిణీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఆహార ప్రజాపంపిణీ శాఖ ఈ మేరకు మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ నుంచి జూన్ 2026 వరకు కేటాయించిన ఆహార ధాన్యాలను ముందుగానే సేకరించి అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని కేంద్రం అన్ని రాష్ట్రాలు, యూటీలను ఆదేశించింది.

# హైదరాబాద్ ఐఎండీ ఆఫీస్‌కు బాంబు బెదిరింపు మెయిల్




**జనోదయ, హైదరాబాద్ , మార్చ్ 07 :**
హైదరాబాద్ వాతావరణ శాఖ (ఐఎండీ) కార్యాలయానికి బాంబు బెదిరింపు మెయిల్ రావడంతో కలకలం రేగింది. ఒక్కసారిగా ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. బేగంపేట ఆఫీస్‌లో 14 ఆర్డీఎక్స్ బాంబులను అమర్చినట్లు మెయిల్ రావడంతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. తనిఖీలు చేపట్టారు. బాంబు లేదని పోలీసుల తేల్చారు. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో హైకోర్టుతో పాటు పలు జిల్లా కోర్టులకు బాంబ్ బెదిరింపులు కలకలం రేపుతున్న సంగతి తెలిసిందే. గత నెలలో రాజమండ్రి జిల్లా కోర్టులో బాంబు ఉందంటూ బెదిరింపు రావడంతో కోర్టు భవనాన్ని ఖాళీ చేయించి డాగ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు చేపట్టారు. మరోవైపు నాంపల్లి సీబీఐ కోర్టుకు, కరీంనగర్ కోర్టుకు బాంబు బెదింరింపులు రావడంతో పోలీసులు హుటాహుటీన అక్కడికి చేరుకున్నారు. న్యాయవాదులను కోర్టు సిబ్బందిని బయటకి పంపారు. అనంతరం డాగ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు చేపట్టారు. అయితే ఇటీవల తరచుగా కోర్టులకు, పాఠశాలలకు బాంబు బెదిరింపులు వస్తున్నాయి. ఇటీవల ఢిల్లీలోని ఓ కోర్టు భవనంలో బాంబు పెట్టామంటూ బెదిరింపులు వచ్చాయి. అంతే కాకుండా తరచుగా విద్యాలయాలకు బెదిరింపులు వస్తున్నాయి.



# హనుమకొండ, సుబేదారి లో చైన్ స్నాచింగ్



జనోదయ,హనుమకొండ, మార్చి 06:

ఉదయం సుమారు 7:00 గంటల సమయంలో హనుమకొండ సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ కాలనీలో ఒక చైన్ స్నాచింగ్ ఘటన జరిగింది. మామిండ్ల నవ్య అనే మహిళ తన నివాసం ఉన్న ఇంటి ముందు ముగ్గు వేస్తుండగా, గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్‌పై అక్కడికి వచ్చి ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని అక్కడి నుండి పరారయ్యారు. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు సుబేదారి పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం రంజిత్ కుమార్ దర్యాప్తు ప్రారంభించారు. నిందితులను గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తున్నారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

# వృద్ధాశ్రమానికి లక్ష వ్యయంతో 16 "మంచములు పంపిణీ"

**రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షుడు మడూరు గణేష్ ఆధ్వ-ర్యంలో -స్వయంకృషి మహిళ సొసైటీ వృద్ధాశ్రమానికి లక్ష వ్యయం తో 16 మంచములు పంపిణీ !!**

వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) మార్చి 06:

రోటరీక్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ డిస్టిక్ 3150 అధ్యక్షుడు మాదురి గణేష్ ఆధ్వర్యంలో మూడవ డివిజన్ ములుగు రోడ్డు స్వయంకృషి మహిళ సొసైటీ వృద్ధాశ్రమంలో వృద్ధులు ముసలి వారు నేలపై పడుకుంటున్నారని తెలిసి వారికి 16 మంచములు దాదాపు లక్ష రూపాయల వ్యయంతో దాతల సహకారంతో రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ వారు అందజేయడం జరిగింది. అనంతరం రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షుడు మడూరు గణేష్ మాట్లాడుతూ.. వరల్డ్ వైడ్ 40 వేల క్లబ్బులు కొన్ని లక్షల మంది సభ్యులతో మా స్వంత ఖర్చులతో సేవ చేసే కార్యక్రమంలో మేము ముందంజలో ఉంటామని, ఎనిమిది నెలలలో దాదాపుగా 10 లక్షల రూపాయల వ్యయంతో పేదలకు కుట్టు మిషన్లు సైకిల్ వాటర్ ప్లాంట్ ఫ్రిడ్జ్ మరియు వాటర్ కూలర్ హాస్పిటల్లో ప్రోటీన్ పౌడర్లు ఉచితంగా పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాము. వీరికి మెడికల్ గా ఏ అవసరం వచ్చినా ఆర్టిఎన్ దేవ మహేందర్ వారి కుమారులు డాక్టర్ విశాల్ రాజ్ (జనరల్ మెడిసిన్) డా సాహస రాజా దేవ హాస్పిటల్ జేపీఎన్ రోడ్డు వారు అందుబాటులో ఉండి ఉచితంగా వారికి సర్వీస్ చేస్తామని అన్నారరన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పొన్న హరినాథ్, కోశాధికారి బండారు కుమారస్వామి, రోటరీ క్లబ్ ముఖ్య నాయకులు తోట సంపత్ కుమార్, బేతి అశోక్ బాబు, జూలూరి కృష్ణమూర్తి, వద్నాల సదానందం, దేవ మహేందర్, పోరండ్ల రత్నాకర్, నాయిని అనిల్, కిరణ్, బేతి రాజేందర్, వేణు స్వయంకృషి సేవ సొసైటీ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.





# అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



జనోదయ,మహబూబాబాద్, మార్చి 06:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై మహబూబాబాద్ ఐడీఓసి కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, ఎమ్మెల్యేలు మురళి నాయక్, దొంతి మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా ఛైర్మన్ ఇనుగల వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార స్థితిని దరఖాస్తుదారులు తెలుసుకునేలా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి సమాచారం వారి సెల్‌ఫోన్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలికల వసతి గృహాల్లో ఇన్సినిరేటర్లు ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో ఆరోగ్య సదస్సులు నిర్వహించి వైద్య పరీక్షలు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. అలాగే గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఛైర్మన్‌లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# డిహెచ్‌పిఎస్ రాష్ట్ర రెండవ మహాసభలను "జయప్రదం చేయండి"

## -సీపీఐ రాష్ట్ర నాయకుడు మేకల రవి

వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) మార్చి 06:

దళిత హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం మరియు రాజ్యాంగ విలువల అమలుకు కట్టుబడి పనిచేస్తున్న దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర రెండవ మహాసభలు ఈ సంవత్సరం ఏప్రిల్ 17, 18 తేదీలలో వరంగల్ నగరంలో ఘనంగా నిర్వహించబడనున్నాయని, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు సీపీఐ రాష్ట్ర నాయకుడు మేకల రవి తెలిపారు. శుక్రవారం శివనగర్‌లోని తమ్మెర భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో దళితులపై జరుగుతున్న అణచివేతలు, దాడులు, వివక్షాత్మక చర్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలుగన్న సమానత్వ సమాజ నిర్మాణం ఇంకా పూర్తిగా సాధ్యం కాలేదని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లు మరియు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కాకపోవడం వల్ల దళితులు అనేక రంగాల్లో వెనుకబడే పరిస్థితి కొనసాగుతోందన్నారు. ప్రభుత్వ రంగాల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ప్రైవేట్ రంగం, విద్య, ఆరోగ్యం, ఉపాధి మరియు రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, భూ సమస్యలను పరిష్కరించేందుకు కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నేపథ్యంలో నిర్వహించనున్న డిహెచ్‌పిఎస్ రాష్ట్ర రెండవ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి సుమారు 500 మంది ప్రతినిధులు, సామాజిక ఉద్యమ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. మహాసభల్లో దళితుల సమస్యలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు చెప్పారు. కాబట్టి రాష్ట్రంలోని దళితులు, ప్రజాస్వామ్యవాదులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని డిహెచ్‌పిఎస్ రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని మేకల రవి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యేసు రత్నం, ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ బాష్మియా, సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్, డిహెచ్‌పిఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘీ ఎలేందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నిమ్మల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీలను మోసం చేసిన సీఎం



- **పొంగులేటి రాజీనామా చేయాలి**
- **ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

జనోదయ, హనుమకొండ, మార్చి 6:

చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ, ఎస్టీ ప్రజలను మోసం చేసి, శిల్పకళావేదికలో సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ ఉద్యోగుల చేత సన్మానం చేయించుకుంటున్నారని డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీలకు ఏం చేశారో శిల్ప కళా వేదికగా ఎస్సీ ఉద్యోగులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హనుమకొండ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ది ప్రజాపాలన కాదు,ప్రతీకార పాలన అంటూ మండిపడ్డారు. భూ భారతి పేరుతో మీ సేవ కేంద్రంగా వందల కోట్ల దోపిడి జరిగిందని జనగామలో బయటపడిందని, అందుకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ కుడా చైర్మెన్ యాదవ రెడ్డి,కార్పొరేటర్లు ఇమ్మడి రాజు,జన్ను జకర్య,గబ్బెట శ్రీను, మంద శ్యాం, జంపన్న,చక్రి,సదాంత్,పూర్ణచందర్,ప్రశాంత్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల శుభ్రత కార్యక్రమం

**జనోదయ శేరిలింగంపల్లి, మార్చి 06 :**

మియాపూర్ ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మియాపూర్ సర్కిల్ 48, శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్ (హెచ్ఓడిల), సిబ్బంది పాల్గొని కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించడం లక్ష్యంగా అధికారులు తెలిపారు. కార్యాలయ పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, సిబ్బంది కలిసి కార్యాలయ ప్రాంగణాలను శుభ్రపరచి, భవిష్యత్తులో కూడా పరిశుభ్రతను పాటిస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. మియాపూర్ సర్కిల్ 48 పరిధిలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# అడ్వాన్స్ బుకింగ్ మోసగాడు అరెస్ట్



- రిమాండ్ కు తరలింపు.
- వివరాలు వెల్లడించిన సీఐ

మచ్చ శివకుమార్

**జనోదయ గజ్వేల్ డిసెంబర్ 27:**

ముందస్తు బుకింగ్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న హైదరాబాదులోనీ బాలాజీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు సంబంధించిన సోలిపేట ప్రభాకర్ రెడ్డిని శుక్రవారం అరెస్టు చేసినట్లుగా హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ తెలిపారు. వివరాలను వెల్లడిస్తూ... నిందితుడు సోలిపేట ప్రభాకర్ రెడ్డి 2018లో 68% వాటాతో కొనుగోలు చేయడం జరిగినది. ఇతనితో పాటు 32% వాటాతో కోడూరు లక్ష్మీ కి భాగస్వామ్యురాలు. గుండ్ల పోచంపల్లి ఏరియాలో ఎస్ వి బి వైభవ్ ప్రాజెక్టు పేరుతో సెవెన్ ఫ్లోర్స్ లో మొత్తం 164 అపార్ట్మెంట్లు కడుతున్నామని, దానికి ముందుగా బుక్ చేసుకుంటే తక్కువ ధరకు ఇస్తామని మోసపు మాటలు చెప్పి బాధితుల దగ్గర నుండి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడుతున్నారు. ఇదే క్రమంలో హనుమకొండ ఏనుగుల గడ్డకు చెందిన బందెల్లి స్వర్ణ దగ్గర ముందస్తు బుకింగ్ పేరుతో తక్కువ ధరకు ఇస్తామని మాయమాటలు చెప్పి రెండు అపార్ట్మెంట్లు తీసుకొనుటకు బుకింగ్ చేసుకుని ఆమె వద్ద నుండి 81 లక్షలు రూపాయలు డబ్బులు తీసుకొని ఇప్పటివరకు ఎటువంటి వర్క్ మొదలు పెట్టకుండా మోసం చేసినట్లుగా తెలిపారు.

# వైద్య విద్యార్థుల రవాణా ఇబ్బందులు తీర్చిన ఎంపీ వంశీకృష్ణ

- -మూడు బస్సులు మంజూరు

**జనోదయ, మందమర్రి మార్చి 6:**

మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థుల రవాణా సమస్యలను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీర్చారు.విద్యార్థుల సౌకర్యార్థం ఎంపీ ల్యాడ్స్ నిధులు 80 లక్షలతో కొనుగోలు చేసిన మూడు బస్సులను శుక్రవారం కాలేజీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నూతన బస్సులను ప్రారంభించి మాట్లాడారు. గతంలో మెడికల్ కాలేజీని సందర్శించగా విద్యార్థులు హాస్టల్‌కు వెళ్లడానికి రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని తన దృష్టికి తీసుకొచ్చారని ఆయన గుర్తు చేశారు. వైద్య విద్యార్థుల ఇబ్బందులను తీర్చాలని ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.80 లక్షలు కేటాయించి మూడు బస్సులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు సూచించానని ఆయన స్పష్టం చేశారు. వైద్య విద్యను అభ్యసించి నిరుపేదలకు వైద్యం అందించే వైద్య విద్యార్థులు కాలేజ్ నుండి హాస్టల్ కు వెళ్లేందుకు సులువుగా ఉండేందుకు ఎంపీ నిధుల నుండి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించానని తెలిపారు. వైద్య విద్యార్థులు కష్టపడి చదివి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని, నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులు, మెడికల్ కాలేజీ సిబ్బంది, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**జనోదయ, మందమర్రి మార్చి 6:**

శాస్త్ర సాంకేతిక రంగాలు అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో మహిళకు అన్ని రంగాలలో రాణించాలని సింగరేణి సేవా సమితిఅధ్యక్షురాలు ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కొని పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో మహిళలకు నిర్వహించిన క్రీడా పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా వారికి నచ్చిన రంగాల్లో ప్రావీణ్యం సంపాదించి అభివృద్ధి పథంలో ముందుకు నడవాలని కోరారు.ఈ సందర్భంగా మహిళలకు బాంబ్ ఇన్ బ్లాస్ట్, త్రో బాల్, గ్రూప్ డాన్స్, స్కిట్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలకు ఏరియాలోని 200 మంది మహిళ లతో పాటు సింగరేణిలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బహు మతులు అందచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్ సెల్ , సేవాసమితి కోఆర్డినేటింగ్ ఆఫీసర్ ఆర్ సత్యనారాయణ (సీనియర్ పిఓ) మహిళా ఉద్యోగులు, సేవ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.







# శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏసీబీ సోదాలు

- టౌన్ ప్లానింగ్ విభాగంపై ప్రత్యేక దృష్టి..ఐదు బృందాలుగా విభజించి తనిఖీలు

**జనోదయ శేరిలింగంపల్లి, మార్చి 6 :**

శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి మున్సిపల్ కార్యాలయంలో (సర్కిల్ 49)శుక్రవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ నేతృత్వంలో అధికారులు ఐదు బృందాలుగా విడిపోయి కార్యాలయంలోని పలు విభాగాలలో తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగంపై ఏసీబీ అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సమాచారం. భవన అనుమతులు, లేఅవుట్ ఆమోదాలు, ఫైళ్ల ప్రాసెసింగ్‌లో అవినీతి ఆరోపణలు ఉన్న నేపథ్యంలో సంబంధిత ఫైళ్లు, రికార్డులు, కంప్యూటర్ డేటాను అధికారులు పరిశీలిస్తున్నారు. కార్యాలయంలో ఉన్న అధికారుల వివరాలు సేకరించడంతో పాటు పలు కీలక పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. కొంతకాలంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో అవకతవకలు జరుగుతున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలోనే ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఏసీబీ తనిఖీలతో జిహెచ్ఎంసి కార్యాలయంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, అధికారులు సోదాలు పూర్తి చేసిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడించే అవకాశం ఉంది.



# మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ

**జనోదయ మందమర్రి మార్చి 6:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణంలోని మున్సిపల్ సిబ్బందితో ప్రతిజ్ఞ నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య క్రమంలో బాగంగా తొలి రోజు కార్యాలయం ఉద్యోగులతో ప్రజలకు నిబద్ధతతో సేవా చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగుమాట్లాడారు. ప్రజలకు సమర్ధవంతమైన, పారదర్శకమైన, వేగవంతమైన పరిపాలనను అందించడమే ప్రగతి ప్రణాళిక లక్ష్యమన్నారు. రాబోయే 99 రోజుల్లో పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, కాలువల నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, పర్యావరణ పరి రక్షణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు.



అదేవిధంగా ప్రజా సమస్యలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారాలుఅందించేందుకు మున్సిపల్ శాఖ లోని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయనున్నాయని తెలిపారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల కోసం ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమర్థ వంతంగా అమలు చేసేందుకు మున్సిపల్ యంత్రాంగం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల భాగస్వామ్యం, సహకారం తోనే కార్యక్రమం విజయ వంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ ఆఫీసర్ పి కృష్ణ ప్రసాద్, మేనేజర్ టి రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్లు ఈ రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ ఎంఏ సమీర్, జూనియర్ అసిస్టెంట్లు వి వసంత్, బి ప్రదీప్, వినయ్ సామ్యూల్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎం గోపి కృష్ణ, ఇన్‌చార్జ్ టియంసి ఎ రఘురాం, బిల్ కలెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఇంద్ర నగర్ గ్రామంలో "ప్రభుత్వ భూమి కబ్జా"!

- ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలి.
- ఇంద్ర నగర్ గ్రామ ప్రజల డిమాండ్.




**జనోదయ, హనుమకొండ, మార్చి 06:** హనుమకొండ జిల్లా, ఎల్కతుర్తి మండలం, ఎల్కతుర్తి గ్రామ శివారులోని ఇంద్రానగర్ గ్రామంలో సర్వే నెంబర్ 697లోని 13.ఎకరాల భూమి చుట్టూ గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న కబ్జా వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారంగా మొత్తం 13 ఎకరాల భూమిలో సుమారు 10 ఎకరాలలో ఇండ్లు ఉన్నప్పటికీ మిగిలిన 3. ఎకరాలలో 1.02 గుంటల భూమిని డాక్టర్ నోముల జయంత్ కుమార్ వారి భార్య నోముల మాదేవి పేరిట గతంలో ఉన్న ఎమ్మార్వోతో పాటు కొంతమంది రెవెన్యూ సిబ్బందితో కలసి కబ్జా చేసి అక్రమంగా పట్టా అమలు చేయించుకొని స్వంతం చేసుకున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ వివాదం కొత్తది కాదని ఇప్పటికే అనేక ఏళ్లుగా కొనసాగుతోందని చెబుతున్నారు గ్రామస్తులు.అయినప్పటికీ రెవెన్యూ అధికారులు ఇప్పటి వరకు ఈ సమస్యను పరిష్కరించకపోవడంతో గ్రామ ప్రజల్లో ఆగ్రహం చెలరేగుతోంది. ప్రభుత్వం భూమి హద్దులను సరిగా గుర్తించి కబ్జా చేసిన భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని ఇకపై ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేసి న్యాయం జరిగేలా చూడాలని స్థానిక ప్రజలు ఈ అంశంపై ఉన్నతాధికారుల దృష్టి సారించాలని కోరుతున్నారు. అవసరమైతే కలెక్టర్ స్థాయిలో విచారణ జరిపి సత్యాసత్యాలను వెలుగులోకి తేవాలని కూడా అభిప్రాయపడుతున్నారు. రెవెన్యూ అధికారులు తక్షణమే భూమి హద్దులను నిర్ణయించి ప్రభుత్వ ఆస్తిని రక్షించాలని పట్టుదలగా డిమాండ్ చేస్తున్నారు. "ప్రభుత్వ భూమి కబ్జా" అనే విషయంపై ఎల్కతుర్తి రెవెన్యూ అధికారులు స్పందిస్తారా లేక నిర్లక్ష్యం చేస్తారా వేచి చూడాల్సిన అంశం.









## ఈఆర్సి ఛైర్మన్ జస్టిస్ నాగార్జున్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్





**జనోదయ,హనుమకొండ, మార్చి 06:** తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్, డాక్టర్ దేవరాజు నాగార్జున్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యుత్ సంబంధిత అంశాలపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో చేపట్టిన బహిరంగ విచారణ నిమిత్తం హనుమకొండ లోని హరిత కాకతీయ కు చేరుకున్న జస్టిస్ నాగార్జున్ ను కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, టీజీఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు, పూల మొక్కలను అందజేశారు.

## విధులు కల్పించాలని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల ధర్నా



**జనోదయ,హనుమకొండ, మార్చి 06:** సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా గత 10 సం,,గా ఏరియాలో విధులు నిర్వహిస్తున్న 213 గార్డులకు టెండర్ కాల పరిమితి ముగిసిందనే సాకుతో తమను విధులకు దూరం చేస్తున్నారని వెంటనే విధులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సెక్యూరిటీ గార్డులు ఏరియా జిఎం కార్యా లయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు మాట్లాడుతూ డివిజన్ లోని ఎస్అండ్ పిసి డిపార్ట్ మెంట్ లో కాంట్రాక్ట్ సెక్యూరిటీ విభాగంలో 213 మంది గత పది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో సెక్యూరిటీ టెండర్ పొందిన విపి వర్గీస్ సెక్యూరిటీ టెండర్ కాల పరిమితి ముగిసిందని, దీంతో సెక్యూరిటీ గార్డులకు డ్యూటీ లను నిలుపుదల చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త టెండర్ వచ్చినప్పటికీ నేటి వరకు అమలు చేయక పోవడంతో 213 మంది గాడ్స్ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతు కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం స్పందించి కొత్తగా వచ్చిన టెండర్ ను వెంటనే అమలు చేసి సెక్యూరిటీ గార్డులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. పాత టెండర్ లో ఉన్న విధంగా 126 పోస్టులను కొనసాగించే విధంగా చూడాలని కోరారు. పోస్టులు తగ్గిస్తే 213 మందికి డ్యూటీలు రాక ఆర్థిక ఇబ్బందులకు గురవు తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ లకు చెందిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.



## పిహెచ్సి వైద్యునికి ఘన సన్మానం

**జనోదయ, మందమర్రి మార్చి 6:** పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమేష్ ను మండలం లోని పొన్నారం గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా అధ్యక్షులు ఈద లింగయ్య లు ఘనంగా సన్మానించారు. శుక్రవారం పి హెచ్ సి లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో వైద్యులు రమేష్ ను వారు ఘనంగా సన్మానించి మాట్లాడారు. గత 6 సం,,గా మండల ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారని ఆయన సేవలను కొనియాడారు. వైద్య ఉన్నత విద్య కోసం మహబూబ్ నగర్ వెళ్ళడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. వైద్య ఉన్నత విద్యను పూర్తి చేసుకొని నిరుపేద ప్రజలకు వైద్య సేవలను నిరంతరాయంగా అందించాలని వారు ఆకాంక్షించారు.

## మత సామరస్యానికి ప్రతీక "రంజాన్ పండుగ"

- మనలో సోదర భావాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది
- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుంది
- దావత్ - ఏ - ఇఫ్తార్ విందులో పాల్గొన్న
- వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు

**వరంగల్ జిల్లా ప్రతినిధి: (జనోదయ) మార్చి 06 :** మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ దావత్ ఏ ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం రోజున గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధి లోని ఏనుమాముల 100 ఫీట్ రోడ్డు శుభం గార్డెన్స్ నందు 3, 14, 43 డివిజన్ల లోని మైనారిటీ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ ఏ ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు

ముందుగా సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు కజ్జూర తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. అనంతరం ముస్లిం పెద్దలు సోదరులు ఎమ్మెల్యే నాగరాజు తలకు టోపీ పెట్టి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. రంజాన్ మాసం పవిత్రమైన మాసం అన్నారు. రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ.. ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతుందంటారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా.. దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే నాగరాజు ముందస్తు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, ప్రజా ప్రతినిధులు డివిజన్ల మైనారిటీ నాయకులు, సోదరులు, డివిజన్ల నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యూత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.









# మంథని డిగ్రీ కళాశాలలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ప్రారంభం

**జనోదయ, మార్చి 06 – గంగాధర:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్లేపల్లి మంథనిలో శుక్రవారం రోజున కమిషనర్ కళాశాల విద్య ఆదేశాల మేరకు "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" పది రోజుల కార్యక్రమాన్ని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. లక్ష్మీనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యాసంస్థల సమగ్ర అభివృద్ధి కోసం మార్చి 6 నుండి 15 వరకు పది రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించిందన్నారు. అందులో భాగంగా మొదటి రోజు కళాశాల ప్రాంగణంలో ఉన్న చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను విద్యార్థులు మరియు సిబ్బంది కలిసి తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, ఫర్జానా, మానస, రజిత, శేఖర్, శ్రీధర్ తదితర బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న పలువురు అతిథులు, నాయకులు



**జనోదయ శేరిలింగంపల్లి, మార్చి 06 :**
మియాపూర్ నివాసి మద్దూరి గంగాధర శాస్త్రి, రమాదేవి కుమార్తె సహిత్య వర్షిణి వివాహం శ్రీనివాస రాఘవతో మియాపూర్‌లోని బ్రహ్మరాంబ మల్లికార్జున కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగ్గదీశ్వర్ గౌడ్, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్, జి.వి. రావు, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు అండ్ చైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాస రాఘవ సహిత్య వర్షిణి దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందం, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమ్మెట ప్రసాద్, బాబ్జీ, సత్యనారాయణ, ప్రేమ్‌చంద్, సుధీర్, నాని, శరత్, వంశీ, రత్నచారి తదితరులు పాల్గొని నూతన దంపతులకు తమ శుభాకాంక్షలు తెలిపారు.



# చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన పోలీసులు

పోలీసు చట్టాలపై అవగాహన అంటే ప్రజలు పోలీసులతో సంబంధం ఉన్న చట్టాలు, తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకోవడం. ఇది ప్రతి పౌరుడికి చాలా ముఖ్యమైనది. ముఖ్యంగా భారతదేశంలో కొన్ని ప్రధాన చట్టాలు పోలీస్ వ్యవస్థకు ఆధారం.ప్రస్తుతం ఉన్న తరుణంలో ప్రతి ఒక్క పౌరులు విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రూరల్ సీఐ వెంకటరమణ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి అన్నారు జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగాడి హీరేహాళ్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీసు వ్యవస్థకు సంబంధించిన నియమ నిబంధనల గురించి వివరించడం జరిగినది ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్నటువంటి లాకప్ రికార్డు రూమ్ ఇతర ప్రదేశాలను విద్యార్థులకు చూపించారు అనంతరం ఏవైనా ప్రమాదాలు జరిగితే వెంటనే అప్రమత్తమై పోలీసులకు ఎలా సమాచారం అందించాలో కూడా విద్యార్థులకు పోలీసులు తెలియజేశారు ఇప్పుడే విద్యార్థి దశ నుండి ఇలా చట్టాలు ఇతర విషయాలపై క్షుణ్ణంగా తెలుసుకొని అలాగే మంచి విద్యను అభ్యసించి మీరు కూడా రాబోవు రోజులలో ఎన్నో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని తద్వారా మీరు పుట్టిన ఊరు మీ తల్లిదండ్రుల గౌరవ ప్రతిష్ఠలను కాపాడాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో జమేదార్ గంగన్న, ధనుంజయ,కృష్ణారెడ్డి నాగరాజు, రామాంజనేయులు,రంగారెడ్డి మల్లికార్జున, రమేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# చొప్పదండి ప్రజలకు ముందుగా క్షమాపణలు చెప్పాలి

**జనోదయ, మార్చి 06 – గంగాధర:**
మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు చొప్పదండి నియోజకవర్గంలో చిచ్చు పెట్టడానికి వస్తున్నారని, రాష్ట్రంలో కేటీఆర్, హరీష్ రావు ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ చిల్లర రాజకీయాలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు హితవు పలికారు. గంగాధర మండలం మధురానగర్‌లోని ఎమ్మెల్యే ప్రజా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్, హరీష్ రావు నియోజకవర్గాల్లోని కొండపోచమ్మ, మల్లన్న సాగర్ రిజర్వాయర్ల కోసం చొప్పదండి నియోజకవర్గం రైతులను బలి చేశారని ఆరోపించారు. ఇక్కడి రైతుల భూములను లాక్కొని మోసం చేశారని అన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పటికీ చొప్పదండి నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఎద్దేవా చేశారు. వరద కాలువ ఓటీలు, నారాయణపూర్ రిజర్వాయర్, ఎడమ కాలువలను పూర్తి చేయడంలో కూడా విఫలమయ్యారని విమర్శించారు. చొప్పదండి నియోజకవర్గానికి ఏం అభివృద్ధి చేశారో హరీష్‌రావు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాలకు కేటాయించిన నిధుల్లో కనీసం 10 శాతం కూడా చొప్పదండికి కేటాయించలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చొప్పదండి నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా కొనసాగుతోందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల పనులను ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయిస్తున్న ఘనత చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు దక్కుతుందని పేర్కొన్నారు. నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు బాధితులకు పరిహారం అందించేందుకు రూ.23.50 కోట్లు మంజూరు చేయించారని, రానున్న రోజుల్లో మరో రూ.20 కోట్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పురుమల్ల మనోహర్, జవ్వాజి హరీష్, వన్నెల రమణారెడ్డి, చిలువేరి నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్లు పోత్తూరి మహేష్, బొమ్మరివేని తిరుపతి, బోయిని ఎల్లేష్, బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, నిజాపురం చందు, గంగాధర సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, మునిగల రాజేందర్, సువిన్ యాదవ్, మ్యాక్ వినోద్, వంగల శ్రీనివాస్, మనిష్ తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేదల సొంతింటి కలలను నిజం చేస్తాం

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం.
- చొప్పదండి నియోజకవర్గం లో 3500 ఇండ్లను మంజూరు చేసాం. రానున్న రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడానికి కృషి చేస్తున్నాం.
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.
- గంగాధర మండలం కాచిరెడ్డిపల్లిలో ఇందిరమ్మ లబ్ధిదారురాలు పెద్ధి సత్తవ్వ మల్లేశం గృహప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే

**జనోదయ, మార్చి 06 – గంగాధర:**
చొప్పదండి నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు పెద్ది సత్తవ్వ మల్లేశం దంపతుల గృహప్రవేశం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరైనారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు సత్తావ్వ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గం లో రెండేళ్లలోనే అర్హులైన లబ్ధిదారులకు 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మందికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో నిరుపేదల సొంటింటి కలను నిజం చేస్తామని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నిరుపేదల కోసం ఒక్కటంటే ఒక్కటి కూడా కట్టించలేదని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు రాని నిరుపేదలు ఆందోళన చెందవద్దని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.





